రోడ్డు మూసివేయడంపై రైతుల ఆగ్రహం

ఇందారం ఓసీపీ మట్టి తరలిస్తున్న లారీలను అడ్డుకున్న రైతులు, యువకులు

జైపూర్, జనవరి 27 : రామరావుపేట గ్రామం నుంచి గోదావరికి వెళ్లే రోడ్డును సింగరేణి అధికారులు రాత్రికిరాత్రే మూసివేయడంపై ఆ గ్రామ రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇందారం ఓసీ నుంచి సింగాపూర్‌కు మట్టి తరలిస్తున్న లారీలను సోమవారం అడ్డుకున్నారు. ఇప్పటి వరకు నాలుగుసార్లు ఆందోళనలు చేసి, వినతిపత్రం ఇచ్చినా స్పందించని ప్రాజెక్టు అధికారి.. దొంగరాత్రి రాహదారిని మట్టిపోసి మూసివేసినట్లు పేర్కొన్నారు. సంఘటన స్థలానికి శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్, జైపూర్ ఎస్ఐ శ్రీధర్ చేరుకొని గ్రామస్తులకు నచ్చచెప్పేందుకు ప్రయత్నించినా ఆందోళన విరమించలేదు. ఇందారం, శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్టుల బ్లాస్టింగ్‌లతో గ్రామంలోని ఇండ్లు పగుళ్లు తేలుతున్నాయని, దుమ్ముధూళితో అనారోగ్యాల పాలవుతున్నట్లు వాపోయారు. అయానా ఓర్చుకొని బతుకుతున్నామని, అధికారులు మాత్రం కనికరించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రోడ్డును వెంటనే తెరువాలని, ప్రత్యామ్నాయం ఏర్పాటు చేశాకే దారిని మూసివేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పెద్దల బాపు, రైతులు నామాల నాగరాజు, నామాల మునీందర్, రాజన్న, గోలి వెంకటేశ్, అగ్గ రవీందర్, పూదరి సత్తయ్య, కొంతం మధూకర్, గోలి కుమార్, జీ సత్యనారాయణ, దుర్గం రాజ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

రైతుల సౌకర్యం కోసమే

రైతుల సౌకర్యం కోసమే ఓబీ డంపుల ఆవల నుంచి కొత్తరోడ్డు నిర్మించి పాత రహదారిని మూసివేసినట్లు శ్రీరాంపూర్ జీఎం సూర్యనారాయణ పేర్కొన్నారు. ఇందారం ఓపెన్‌కాస్టు నుంచి భారీ వాహనాలు నడుపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశమున్నందున ప్రజలకు మరోదారి ఏర్పాటు చేశాకే పాతదారిని మూసివేసినట్లు తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన రహదారి సురక్షితంగా ఉంటుందని, వినియోగించుకోవాల్సిందిగా కోరారు.

నూతన పెన్షన్ విధానం రద్దు చేయాలి

పెంచికల్ పేట్, జనవరి 27 : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత విధానాన్ని పునరుద్ధరించాలని పీఆర్టీయూ మండలాధ్యక్షుడు యాదగిరి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తహసీల్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ జుగాడి రావుకు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు విజయనిర్మల ఉపాధ్యాయులు లక్ష్మి, సంతోష్, భాష, ఈశ్వర్‌రావు, అప్పారావు, ప్రియాంక, భాగ్యశ్రీ, ఉజ్వల పాల్గొన్నారు.

దండేపల్లి, జనవరి 27 : పాత పెన్షన్ స్కీం ఇవ్వాలని పీఆర్టీయూ టీఎస్ ఆధ్వర్యంలో తహసీల్ కార్యాలయంలో డీటీ విజయకు వినతిపత్రం అందించారు. మండల అధ్యక్ష, కార్యదర్శులు రావణవేణి రవి, మల్యాల మల్లేశ్, జిల్లా గౌరవాధ్యక్షుడు కొండు జనార్దన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అప్పాల మనోహర్, విజయచందర్, శ్రీనివాస్, గంగన్న, నర్సింహులు ఉన్నారు.

కౌటాల, జనవరి 27 : యూపీఎస్ పెన్షన్ స్కీం రద్దు చేయాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పుల నరసింహ చారి అన్నారు. ఈ మేరకు తహసీల్దార్ మస్కూర్ అలీకి వినతి పత్రాన్ని అందించారు. మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎంఎల్ రాజు, గణపతి, రాష్ట్ర సలహాధ్యక్షుడు మార్త రమేశ్, సభ్యులు రాంచందర్, విజయ్ సింగ్, విఠల్, శివాజీ తదితరులున్నారు.

విద్యార్థులకు ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్

నస్పూర్, జనవరి 27 : ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు మంచిర్యాల డీఈవో యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి మధుబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 29న పాఠశాల స్థాయి, 31న మండలస్థాయి, ఫిబ్రవరి 4న జిల్లాస్థాయి, 12న రాష్ట్రస్థాయి టాలెంట్ పరీక్షలు ఆన్‌లైన్ పద్ధతిలో ఉంటాయని పేర్కొన్నారు. ఎంఈవోలు, హెచ్ఎంలు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.



మందమర్రి : టీబీజీకేఎస్ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న ఉపాధ్యక్షుడు సంపత్

సీసీసీ నస్పూర్ : జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

టీబీజీకేఎస్‌తోనే హక్కులు సాధ్యం

మందమర్రి, జనవరి 27 : తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్)తోనే కార్మికుల హక్కులు సాధ్యమని ఆయా ఏరియాల నాయకులు పేర్కొన్నారు. సింగరేణి వ్యాప్తంగా టీబీజీకేఎస్ ఆవిర్భావ వేడుకలను ఆదివారం నాయకులు ఘనంగా నిర్వహించారు. మందమర్రి పట్టణంలోని మార్కెట్ సమీపంలో గల యూనియన్ కార్యాలయం ఎదుట ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, నాయకులు, కార్యకర్తలతో కలసి ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జెండా ఎగురవేశారు. కేక్‌కట్ చేసి, పంపిణీ చేశారు. ఏరియాలోని వర్క్‌షాప్, కేకే ఓసీ, కేకే-5 గనులతో పాటు, అన్ని విభాగాల్లో నాయకులు, కార్యకర్తలు వేడుకలు నిర్వహించారు. పదేళ్లపాటు, గుర్తింపు సంఘంగా ఉన్న సమయంలో కార్మికులకు అనేక హక్కులను సాధించడంతో పాటు, ఎన్నో సమస్యల పరిష్కారానికి కృషిచేసినట్లు చెప్పారు.

ఘనంగా ఆవిర్భావ వేడుకలు

సీసీసీ నస్పూర్, జనవరి 27 : నస్పూర్‌కాలనీలోని టీబీజీకేఎస్ కార్యాలయం వద్ద డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్ వేడుకలు నిర్వహించారు. తమ గౌరవాధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కార్మికులకు అనేక హక్కులు సాధించిపెట్టారని వివరించారు. నాయకులు పానుగంటి సత్తయ్య, ఎండీ లాల, బుడ్డి ప్రసాద్, ఉత్తేజ్‌రెడ్డి, తొంగల రమేశ్, గడ్డం మహిపాల్‌రెడ్డి, జగదీష్, వెంకట్‌రెడ్డి, బానోత్ రాజు నాయక్, ఉప్పల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

కాసిపేట, జనవరి 27 : మందమర్రి ఏరియా కాసిపేట-1 గనిపై టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ నాయకుడు వొడ్నాల రాజన్న, పిట్ కార్యదర్శి బైరి శంకర్.., కాసిపేట 2 ఇంక్లైన్ గనిపై బీ రిలే టీబీజీకేఎస్ నాయకులు, కోల్ కట్టర్ రాజయ్య, సపోర్ట్ మన్ రాజయ్య, కారుకూరి తిరుపతి, సారంగపాణి యూనియన్ జెండాలను ఎగురవేశారు. సింగరేణి మనుగడ కోసం కారుణ్య నియామకాలు అందించిన చరిత్ర కేసీఆర్, టీబీజీకేఎస్, బీఆర్ఎస్‌దేనని పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఏరియా నాయకులు బెల్లం అశోక్, సొల్లంగి శ్రీనివాస్, అష్టలుద్దీన్, బండారి రమేశ్, డీ రమేశ్, మైఖల్, కృష్ణ, వెంకటేశ్, సింగతి కృష్ణ, పోశం, రాజ్ కుమార్, మురళీ, తేజ, యాదగిరి, జగన్, సత్య ప్రసాద్, కారుకూరి వెంకటేశ్, టెండల్ తిరుపతి, కేదరి, దినేష్, కలాలి రాజేశ్, రవి, నరసింహ కార్మికులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి, జనవరి 27 : బెల్లంపల్లి ఏరియా దవాఖానలో టీబీజీకేఎస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. దవాఖాన ఆవరణలో జండాను ఎగురవేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పిట్ కార్యదర్శి ఉదయ్‌కిరణ, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి రవూఫ్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు నూనేటి సత్యనారాయణ, డిప్యూటీ జనరల్ కార్యదర్శి సిరిశెట్టి సత్యనారాయణ, చీఫ్ సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి అనుముల సత్యనారాయణ, నాయకులు కానుగంటి కుమారస్వామి, వీరాస్వామి, బోగి శ్రీనివాస్, దవాఖాన సిబ్బంది పాల్గొన్నారు.

రెబ్బెన, జనవరి 27 : బెల్లంపల్లి ఏరియాలోని ఖైర్‌గూడ ఓసీపీలో టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు, గోలేటి సీహెచ్‌పీలో నాయకుడు వంగ మహేందర్, గోలేటి టీబీజీకేఎస్ కార్యాలయంలో కార్నాథం వెంకటేశం యూనియన్ జెండాలను ఎగురవేశారు. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్, టీబీజీకేఎస్ ఎన్నో హక్కులు సాధించి పెట్టినట్లు పేర్కొన్నారు. టీబీజీకేఎస్ నాయకులు ఉన్నారు.

బెల్లంపల్లి : జెండా వద్ద నినాదాలు చేస్తున్న నాయకులు



కాసిపేట : 1వ గనిపై వేడుకల్లో టీబీజీకేఎస్ నాయకులు

రెబ్బెన : ఖైర్‌గూడ ఓసీపీలో ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

ఆసిఫాబాద్ టౌన్, జనవరి 27 : ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, నాణ్యమైన విద్య అందించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధి గోడవెల్లి గ్రామంలో గల మహాత్మా జ్యోతి బాపూలే బాలుర పాఠశాల, కళాశాలను సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదులు, వంటశాల, సరుకుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు గుణాత్మక విద్య అందించడంతో పాటు, వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రిన్సిపాల్ శ్వేతకు సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, వంట సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులు వినియోగించాలని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో సరుకులను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ఉత్పత్తుల ఎగుమతిని పెంచాలి

నస్పూర్, జనవరి 27 : జిల్లా నుంచి ఉత్పత్తుల ఎగుమతి శాతాన్ని పెంపొందించాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో గ్రామీణాభివృద్ధి, పంచాయతీ, ఉద్యానవన, బ్యాంకింగ్, వ్యవసాయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ, పరిశ్రమ రంగాలను ప్రోత్సహిస్తూ ఉత్పత్తుల ఎగుమతి శాతాన్ని పెంచేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. మామిడి, వరిధాన్యం ఎగుమతులపై దృష్టి సారించాలని, ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజీ సెంటర్లను ఏర్పాటు చేసి నాణ్యమైన ఉత్పత్తులు ఎగుమతి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ద్వారా కుల వృత్తులకు ఆర్థిక చేయూతనిచేందుకు కృషి చేస్తామన్నారు. ఈ క్రమంలో అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని, పథకంపై అవగాహన కల్పించాలని సూచించారు.

దివ్యాంగ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ..

మంచిర్యాల (ఏసీసీ), జనవరి 27 : మంచిర్యాల కలెక్టరేట్‌లో కలెక్టర్ కుమార్ దీపక్ దివ్యాంగ ఉద్యోగుల క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి రవూఫ్ ఖాన్, దివ్యాంగ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సీహెచ్ బాపు, ప్రధాన కార్యదర్శి కందుల తిరుపతి, మల్లేశ్, సురేందర్, ఈశ్వరి, తిరుపతి, కుమారస్వామి, మురళి, పోచన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌ను పునరుద్ధరించాలని నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న రిటైర్డ్ కార్మిక కుటుంబాలు

బెల్లంపల్లి, జనవరి 27 : సింగరేణి రిటైర్డ్ కార్మిక కుటుంబాల్లో తొలగించిన విద్యుత్‌ను వెంటనే పునరుద్ధరించాలని రిటైర్డ్ కార్మిక కుటుంబాల సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పాత జీఎం కార్యాలయం ఎదుట టేకుల, కన్నాల బస్తీలవాసులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చెమటను చిందించి, బొగ్గు ఉత్పత్తి చేసి రిటైర్డ్ అయిన తమపై సింగరేణి యాజమాన్యం విద్యుత్ కనెక్షన్లు తొలగించి, ఇబ్బందులకు గురిచేస్తున్నదని ఆరోపించారు.

చీటింగ్ కేసులో టీచర్ సస్పెండ్

జన్నారం, జనవరి 27 : జన్నారం మండలం కిష్టాపూర్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు జాడి మురళిని సస్పెండ్ చేస్తూ మంచిర్యాల డీఈవో యాదయ్య సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని పొనకల్ గ్రామానికి చెందిన జాడి మురళి.. తన్వితా ఆయుర్వేదిక్ పేరుతో నర్సయ్య అనే తోటి టీచర్‌ను అధిక డబ్బు వస్తాయని నమ్మించి రూ.24 లక్షలు పెట్టుబడులు పెట్టించాడు. తనను మోసం చేశాడని నర్సయ్య ఫిర్యాదు చేయగా, పోలీసులు మురళిని అరెస్టు చేశారు. ఈ విషయంపై విచారణ జరిపిన అనంతరం టీచర్‌ను డీఈవో సస్పెండ్ చేశారు.

వైన్స్‌లకు జరిమానా

కౌటాల, జనవరి 27 : మండల కేంద్రంలోని బాలాజీ, శ్రీ వైష్ణవి వైన్సులకు పంచాయతీ కార్యదర్శి సుబ్బు సాయికృష్ణ సోమవారం రూ.2500 చొప్పున జరిమానా విధించారు. దుకాణాల్లో నిబంధనలకు విరుద్ధంగా విచ్చల విడిగా ప్లాస్టిక్ వాడుతున్నారన్న ఫిర్యాదుల మేరకు నోటీస్ జారీ చేయడంతో ఫైన్ వేసినట్లు ఆయన తెలిపారు. గతంలోనూ పలుమార్లు ఈ వైన్ షాప్‌ల ఎదుట నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నిలుపుతూ, మందుబాబులు వీరంగం సృష్టించిన ఘటనలున్నాయి.

కలప పట్టివేత

దండేపల్లి, జనవరి 27 : లింగాపూర్ వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన కలపను పట్టుకున్నట్లు తాళ్లపేట ఎఫ్ఆర్వో సుష్మారావు తెలిపారు. పట్టుకున్న కలపను రేంజ్‌కు తరలించామని పేర్కొన్నారు. ఈ దాడిలో ఫారెస్టు, బేస్ క్యాంప్ సిబ్బంది ఉన్నారు.

సులభ్ కాంప్లెక్స్ కూల్చివేత అడ్డుకోవాలి

మందమర్రి, జనవరి 27 : రైల్వే మూడోలైన్ నిర్మాణం పేరిట మందమర్రి పట్టణంలోని రామన్‌కాలనీ సమీపంలో ప్రజల సౌకర్యార్థం నిర్మించిన సులభ్ కాంప్లెక్స్ కూల్చివేతను సింగరేణి యాజమాన్యం అడ్డుకోవాలని సింగరేణి సులభ్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టీయూ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఏరియా ఎస్‌వోటూ జీఎం విజయ్‌ప్రసాద్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో సింగరేణి యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మానందం, ప్రధాన కార్యదర్శి ఎండీ జాఫర్, కార్మికులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి విద్యార్థికి అవార్డు

బెల్లంపల్లి, జనవరి 27 : హైదరాబాద్‌లోని షేక్‌పేట్ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల(సీఓఈ)లో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న బెల్లంపల్లి పట్టణానికి చెందిన ప్రథమ్ పాండే ఉత్తమ విద్యార్థిగా ఎంపికయ్యాడు. విద్య, సాంస్కృతిక కార్యక్రమాల్లో అత్యుత్తమ ప్రతిభ చూపినందుకు హెచ్ఎం బాలస్వామి చేతుల మీదుగా అవార్డు అదుకున్నాడు. సీనియర్ లెక్చరర్ గురువారెడ్డి, హౌజ్ మాస్టర్ ఇస్మాయిల్ మహ్మద్, బాలకృష్ణ, బాలరాజు, లెక్చరర్లు, సిబ్బంది అభినందించారు.

కఠిన చర్యలు తీసుకోవాలి

దండేపల్లి, జనవరి 27 : లక్షెట్టిపేట మండలం రంగపేట గ్రామానికి చెందిన అవునూరి రాజయ్యను కులం పేరుతో దూషించిన లక్షెట్టిపేట మండలంలోని చందారం గ్రామానికి చెందిన మిల్కూరి మల్లేశ్‌ను వెంటనే అరెస్ట్ చేసి, రిమాండ్‌కు పంపాలని అలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కో కన్వీనర్ కొల్లూరి రవికుమార్ డిమాండ్ చేశారు. దండేపల్లి మండల కేంద్రంలో సోమవారం మాట్లాడారు. సంఘ మండల అధ్యక్ష, కార్యదర్శులు జిల్లెపెల్లి రాజశేఖర్, దూట సాయికుమార్, కోడి రాజేశ్, దుర్గాప్రసాద్, సుదర్శన్ ఉన్నారు.

విజేతలకు బహుమతులు

హాజీపూర్, జనవరి 27 : వేంపల్లి మాజీ సర్పంచ్ బాపు ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక క్రికెట్ పోటీల్లో విజేతలకు సోమవారం బహుమతులు అందజేశారు. విన్నర్ కృష్ణ జట్టుకు రూ.5వేలు, రన్నర్ నరెడ్ల వరుణ్‌కుమార్ జట్టుకు రూ.3వేలతో పాటు, షీల్డులను బహూకరించారు. కార్యక్రమంలో రాజేశం, తిరుపతి, శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.

ట్రైయినీ ఎస్ఐలకు అవగాహన

సీసీసీ నస్పూర్, జనవరి 27 : నూతనంగా ఎంపికైన ట్రైయినీ పీఎస్ఐలకు సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం విధులపై అవగాహన కల్పించారు. 20 మంది సివిల్ పీఎస్ఐలు ఇక్కడికి వచ్చారు. ఎస్ఐ సుగణాకర్ స్టేషన్‌లో రికార్డులను ఎలా అలైన్‌మెంట్ చేయాలి, ఫంక్షనల్ వర్టికల్స్‌లో రిసెప్షన్ వర్టికల్, అడ్మిన్ వర్టికల్, స్టేషన్ రైటర్ వర్టికల్, ఎస్‌హెచ్ఓ వర్టికల్, తదితర అంశాలపై వివరించారు.

ఘనంగా రాంజీ గోండు వార్షికోత్సవం

బెల్లంపల్లి, జనవరి 27 : పట్టణంలోని రాంజీ గోండు విద్యార్థి నిలయంలో 17వ వార్షికోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కాసిపేట మండలం దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ ఫ్యాక్టరీ చీఫ్ జీఎం ఆనంద్ అనిల్ కులకర్ణి హాజరయ్యారు. ఆ నిలయం అధ్యక్షుడు కొడిప్యాక విద్యాసాగర్, కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు, శిశు మందిర్ హెచ్ఎం పూదరి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఐక్యత సభ పోస్టర్ల విడుదల

నస్పూర్, జనవరి 27 : ఖమ్మంలో మంగళవారం జరిగే రెండు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి (పీడీఎస్‌యూ) ఐక్యత సభ పోస్టర్లను మంగళవారం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తూ గురుకులాల్లో రోజుకో విద్యార్థి పిట్టల్లా రాలిపోతున్నా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాయకులు కార్తీక్, తిరుపతి, దీపిక, వైష్ణవి, అంజి పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయండి

మంచిర్యాల (ఏసీసీ), జనవరి 27 : వరంగల్ ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్‌లో ఫిబ్రవరి 2న జరిగే బీసీ రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని బీసీ నాయకులు కోరారు. జిల్లాకేంద్రంలోని ఓ ప్రైవేటు కాలేజీలో సోమవారం సభకు సంబంధించిన వాల్ పోస్టర్ విడుదుల చేశారు. బీసీ నాయకులు వడ్డెపల్లి మనోహర్, గుమ్ముల శ్రీనివాస్, మహేశ్, గజ్జెల్లి వెంకటయ్య, పల్లె భూమేశ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక

విద్యార్థిని సంజనను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

జైపూర్, జనవరి 27 : జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు జైపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని సంజన ఎంపికైంది. ఖమ్మంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో ప్రతిభచూపింది. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంజనను సన్మానించారు. శ్యాం సుందర్, పీడీ గోపాల్ పాల్గొన్నారు.

ఎఫ్ఎల్ఎన్, క్యూరియాసిటీ కిట్ల పంపిణీ

నస్పూర్, జనవరి 27 : జిల్లాలో ఎంపిక చేసిన 85 ప్రాథమిక పాఠశాలలకు ఎఫ్ఎల్ఎన్ వండర్ బాక్సులు, 18 కేజీబీవీలకు ఒక సైన్స్, మ్యాథ్స్ కిట్‌ను సోమవారం జిల్లా సైన్స్‌కేంద్రంలో క్వాలిటీ కో ఆర్డినేటర్ సత్యనారాయణమూర్తి, జిల్లా సైన్స్ అధికారి మధుబాబులు పంపిణీ చేశారు. ప్రభుత్వ బోధన అభ్యసన ప్రక్రియను సులభతరం చేసేందుకు, విద్యార్థుల్లో జిజ్ఞాస రేకేత్తించచేందుకు, నేర్చుకున్న అంశాలు సులభంగా గుర్తుంచుకునేందుకు ఈ కిట్లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీసోర్స్ పర్సన్లు శ్రీమూర్తి, శ్రీనివాస్, కాసం సంతోష్, మల్లేశ్, రాజమల్లు, అర్చనావెంకటేశ్, ఖాదర్, ప్రధానోపాధ్యాయులు, సీఆర్టీలు పాల్గొన్నారు.

నారాయణపూర్ గ్రామ కమిటీ

రెబ్బెన, జనవరి 27 : నారాయణపూర్ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటిని ఎన్నుకున్నట్లు జిల్లా యువజన నాయకుడు జంగపల్లి రాజేశ్ మాదిగ తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా వేమునూరి పవన్ కల్యాణ్, ఉపాధ్యక్షుడుగా వేమునూరి మధూకర్, అధికార ప్రతినిధిగా అయిళ్ల మల్లేశ్, సహాయ కార్యదర్శిగా వేమునూరి నవీన్, సలహాదారులుగా అయిళ్ల తిరుపతి ఎన్నికైనట్లు పేర్కొన్నారు. నాయకులు ఇప్ప నవీన్, ఇగురపు రాజగోపాల్ ఉన్నారు.

ప్రజలు అపోహలకు గురికావద్దు

చెన్నూర్, జనవరి 27 : ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకున్న ప్రజలు అపోహలకు గురికావద్దని మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యవర్తులతో ప్రలోభాలకు గురికావద్దని సూచించారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇతర పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి జాబితా వార్డు సభల్లో తెలియజేసినటుల, ఇంకా దరఖాస్తు చేసుకోని వారు మున్సిపల్ కార్యాలయంలో చేసుకోవాలని సూచించారు.

ఎలక్ట్రీషియన్ దినోత్సవం

మందమర్రి, జనవరి 27: మందమర్రి పట్టణంలో సోమవారం ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎలక్ట్రీషియన్ దినోత్సవం నిర్వహించారు. స్థానిక మార్కెట్‌లో సొసైటీ సభ్యులు థామస్ అల్వా ఎడిసన్ చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం పతాకాన్ని ఆవిష్కరించారు. సొసైటీ సభ్యులు, ప్రైవేట్ ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు పాల్గొన్నారు.

నేడు స్పేస్ అండ్ డిఫెన్స్ ఎక్స్‌పో

ఏర్పాట్లు పరిశీలిస్తున్న ట్రస్మా ప్రతినిధులు

మంచిర్యాలటౌన్, జనవరి 27: ఇస్రో, డీఆర్డీవో సహకారంతో మంచిర్యాలలోని ఉషోదయ పాఠశాలలో మంగళవారం స్పేస్ అండ్ డిఫెన్స్ ఎక్స్‌పో నిర్వహిస్తున్నట్లు ట్రస్మా ప్రతినిధులు తెలిపారు. ముఖ్య అతిథులుగా కేంద్ర రక్షణ శాఖ మంత్రి ముఖ్య సలహాదారు డాక్టర్ జీ సతీశ్‌రెడ్డి, ఇస్రో సీనియర్ శాస్త్రవేత్త ఈ శివకుమార్, కలెక్టర్ కుమార్ దీపక్, డీఈవో యాదయ్య, ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. 5వేల మంది విద్యార్థులు, 10వేల మంది ఉపాధ్యాయులు రానున్నట్లు వివరించారు. దేశ రక్షణ కోసం పనిచేసే క్షిపణి వ్యవస్థ, సాంకేతికతను రూపొందించే ప్రక్రియలు, సాయుధ దళాల రక్షణ, అంతరిక్ష, రక్షణ రంగాల్లో చేసిన ప్రయోగాలను ఇందులో వివరించనున్నట్లు తెలిపారు. ఏర్పాట్లను సోమవారం ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు, ఉషోదయ పాఠశాల కరస్పాండెంట్ వై బాలాజి, ట్రస్మా ఫైనాన్స్ సెక్రటరీ విష్ణువర్ధన్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురభి శరత్‌కుమార్, కార్యవర్గ సభ్యుడు ప్రవీణ్, జిల్లా కోశాధికారి ఉదారి చంద్రమోహన్, జిల్లా గౌరవాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, పట్టణాధ్యక్షుడు దుర్గా ప్రసాద్, జాన్ థామస్, జిల్లా సైన్స్ అధికారి మధుబాబు పరిశీలించారు.

దవాఖాన, వైకుంఠధామం పనుల పరిశీలన

మంచిర్యాల టౌన్, జనవరి 27 : మంచిర్యాల పట్టణంలో నిర్మిస్తున్న మాతా శిశు, సూపర్ స్పెషాలిటీ దవాఖాన భవనం, వైకుంఠధామం పనులను సోమవారం ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు పరిశీలించారు. గడువులోగా పనులు పూర్తిచేయాలని, నాణ్యత విషయంలో రాజీపడవద్దని అధికారులకు సూచించారు. వైకుంఠధామాన్ని మహాశివరాత్రి రోజున ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఆయన వెంట నాయకులు, అధికారులు ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

రామకృష్ణాపూర్, జనవరి 27 : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మందమర్రి మండల పరిధిలోని పులిమడుగు, రామకృష్ణాపూర్‌లోని బీ జోన్‌లో సాంస్కృతిక సారధి కళాకారుల బృందంతో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ప్రజలు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయవద్దని కళారూపాల ద్వారా తెల